# ఎక్కడపడితే అక్కడ చెత్త

- తీరు మార్చుకోని స్థానికులు,పలువురు వ్యక్తులు
- అవగాహన కల్పించినా శూన్యం..
- ఇక నుంచి తీరుమార్చుకోకపోతే కఠిన చర్యలు

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు తమ ఇండ్ల లోని చెత్తను రోడ్లపై పారబోస్తున్నారు. చెత్తను అరుబయట పారవేయడం ద్వారా జరిగే అనార్థాల గురించి అధికారులు,సిబ్బంది అనేక మార్లు ప్రజ లకు అవగాహన కల్పించినా ప్రజలు తమ తీరు మార్చుకోకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.కార్పొరేషన్ పరి ధిలోని పలు ప్రాంతాల్లో కొంతమంది ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను రోడ్డుకు ఇరువైపులా పారబోస్తున్నారు. ఇంటింటికీ చెత్త రిక్షాలు వచ్చినా వారికి చెత్తను ఇవ్వకుండా అరుబయట రోడ్డుకు ఇరువైపులా ఎవరులేని సమయంలో పడేసి వెళ్తున్నారు. అవగాహన కల్పించినా ప్రయోజనం లేకుండా పోతుందని సంబంధిత సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా చెత్తను రోడ్డు పక్కన వేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య జవాన్లకు అది తలనొప్పిగా మారింది.జవాన్లు కాపు కాసి చెత్త పారబోస్తున్న వారిని పట్టుకుని వారితోనే ఆ చెత్తను ఎత్తి వేయిస్తున్నారు. దీనిలో భాగంగా ఓ వ్యక్తి మంగళ వారం చెత్తను అరుబయట పారబోస్తుండగా పారిశుద్ధ్య జవాన్ వారిని పట్టుకుని

పారబోసిన వారిచేతనే చెత్తను తీయిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

చెత్తను పారబోసిన వారితోనే తీయించారు . ఇకనుంచి ఎవరైనా చెత్తను అరుబయట వేస్తే వారితోనే చెత్తను తీయించడంతో పాటు వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చెత్త రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. – బండ్లగూడ,ఫిబ్రవరి 4:

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో బుధ వారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉం టున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. లక్ష్మీగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు లక్ష్మీగూడ గ్రామం, హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్‌జీకే, బాంబే కాలనీ, బృందా వన్ కాలనీ, గణేష్‌నగర్ ప్రాంతాల్లో మరమ్మ త్తుల కారణంగా కోత విధిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బం దికి సహకరించాలని కోరారు.

## గంజాయి సేవిస్తున్న.. ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 4: బంజారాహిల్స్‌లో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీ సులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజా రాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని గౌరీశంకర్ వైన్స్ ఎదురుగా కొంతమంది వ్యక్తులు అనుమా నాస్పదంగా సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు.
ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వినాయక్‌నగర్‌కు చెందిన ఇ.బాలా జీ(21), సాయితేజ(21),ఉదయ్‌నగ ర్‌కు చెందిన జే. రాజు(24)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 12గ్రాముల గంజాయి స్వాధీ నం చేసుకున్న పోలీసులు వారిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకట నలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 18వ తేదీ వరకు చెల్లించాలని పేర్కొన్నారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 22వ తేదీ వరకు, రూ.200 అపరాధ రుసుముతో 24వ తేదీ వరకు చెల్లించ వచ్చని వివరించారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామ న్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 4 : మధ్యా హ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యా హ్న భోజన కార్మికులతో కలిసి శంషాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ శంషాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లు లు చెల్లి చాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ మండల అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతోనే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు రావడంలేదన్నారు. ఏడు నెలలుగా 9,10 తరగతుల వంట బిల్లులు చెల్లించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దీంతో పాటు 2వేల చొ ప్పున వేతనం 7 నెలల నుంచి ఇవ్వకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు తప్పడంలేదని వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మి కుల సంఘం అధ్యక్షుడు గణేష్, కార్మికులు భారతమ్మ,శివలీల, రాజు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే,హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆదేశాలతో మంగళవారం షేక్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్ 2025 బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్బర్,ఎల్లేష్,లక్ష్మణ్,రాజ్‌కుమార్,వేణు పాల్గొన్నారు.– షేక్‌పేట్ ఫిబ్రవరి 4

## దారి మూసివేయడం సబబు కాదు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4: ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న దారిని అకస్మా త్తుగా మూసి వేసి ఇబ్బందులు కలిగిం చడం సరైన పద్ధతి కాదని రాజేంద్రన గర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సూచించారు. మంగ ళవారం బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ బుద్వేల్ రైల్వే స్టేషన్ నుంచి నేతాజీ నగర్ మీదుగా వందల మంది పలు కంపెనీల్లో పని చేసుకోవడా నికి వెళ్తుంటారన్నారు. వారికి ఈ మార్గం ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. కానీ రైల్వే అధికారులు పట్టాలపై నుంచి దాటుతూ వెళ్తున్న క్రమంలో రైల్ ప్రమా దాలు జరుగుతాయనే సాకు చూపిస్తూ అక స్మాత్తుగా మార్గాన్ని మూసివేయడం సరికా దన్నారు. వారం రోజుల నుంచి ఈ దారిని మూసి వేయడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్య తన దృష్టికి రావడంతో వెంటనే అధికారు లతో చర్చించానన్నారు. మూడు ఫీట్ల దారి ఇవ్వడానికి రైల్వే అధికారులను ఒప్పించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏఈ, స్థానిక నాయకులు మాధవరెడ్డి, సుధాకర్‌గౌడ్, కృష్ణాగౌడ్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బుద్వేల్ రైల్వేస్టేషన్‌లో రహదారి విషయంపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## పల్లెచెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

పల్లెచెరువును సందర్శించి సమస్యలు చూపిస్తున్న సీపీఎం నాయకులు.

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4: పల్లెచెరువు అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకు మార్ వెల్లడించారు. మంగళవారం సీపీఎం నాయకులు పల్లెచెరువుతో పాటు పక్కనే ఉన్న హరిజన బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెచెరువుతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు పూర్తిగా అధ్వానంగా మారా యన్నారు.
అధికారుల పర్యవేక్షణ లోపంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. పల్లెచెరువులో దట్టమైన గుర్రపు డెక్క, చొప్ప గడ్డి, చెత్తాచెదారం పెరిగిపోయాయన్నారు. అలాగే కట్టమై సమ్మ దేవాలయం ఆవరణలో ఉన్న బాత్‌రూమ్స్ మొత్తం కూలి ఖాళీ గోడ లతో నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ స్థలం చుటు పక్కల ఉన్న ఖాళీ స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండా ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను కోరారు. మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడా లని నీటి సదుపాయం, బోరును ఏర్పాటు చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మో హన్‌రావు, భాస్కర్, కాలే రాజు, ఇమ్రాన్, కిశోర్, లక్ష్మణ్, జహంగీర్, అశోక్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్ తదితరులున్నారు.

## టోలిచౌకి సమతా కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

షేక్‌పేట్ ఫిబ్రవరి 4: జూబ్లీహిల్స్ నియోజక వర్గం షేక్‌పేట్ డివిజన్ టోలిచౌకి సమతా కాలనీలో షేక్‌పేట్ కార్పొరేటర్ రాషీద్ ఫర్హా జుద్దీన్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళ వారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణా లు పాటించాలన్నారు.
కార్యక్రమంలో సమతా కాలనీ ప్రెసిడెంట్ సయ్యద్ ముజీబ్ అహ్మద్‌లు ప్రారంభిం చారు.

CMS
CMS DEGREE COLLEGE
Affiliated to Osmania University (Co-Education)
41/3RT, SRI SAI NIVAS Building, SR NAGAR, Hyderabad-500038. Ph: 9959616054
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS
LECTURERS Commerce, Management, English and Sanskrit.
ELIGIBILITY PG in Concerned Subject with Minimum 55% of Marks is required. Interested Candidates may send their resume with in 10 Days.
Email ID: cmsdegreecollege199@gmail.com
Sd/- SECRETARY/CORRESPONDENT

### మల్లన్నస్వామి ఉత్సవాలకు హాజరైన కార్తీక్‌రెడ్డి

మల్లన్నస్వామి ఉత్సవాలకు బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి కార్తీక్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శంషాబాద్ పట్టణంలోని మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం రేణుకా ఎల్లమ్మ కల్యాణం, బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మ డిరంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు, రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, గౌస్‌పాషా, కొన్నమొల్ల శ్రీనివాస్, గుంటి చరణ్,చిన్నగండు రాజేందర్, హన్మంతు, కొమ్మగోపాల్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. – శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 4 :

## గంధంగూడలో చెలరేగిన మంటలు

గంధంగూడలో ఉన్న ఖాళీ స్థలంలో ఎగిసి పడుతున్న మంటలు

బండ్లగూడ,ఫిబ్రవరి 4 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడలో ఉన్న ఖాళీ స్థలంలో మంగళ వారం మధ్యాహ్నం ఒక్క సారిగా మంటలు చెలరేగాయి.దీంతో అప్రమత్తం అయిన కేకే నగర్ కాలనీ వాసులు అసోసియేషన్ సభ్యు లైన రాధాకృష్ణకు సమాచారం అందిం చారు.దీంతో ఆయన డయల్ 100కు ఫోన్ చేసి ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు.ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గుర య్యారు.మంటలను అదుపు చేసిన అగ్ని మాపక సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞ తలు తెలిపారు.

**సమస్యలు పరిష్కరించండి:** సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయంలో డీజీఎం ఉదయ్‌నాథ్ కోట్లను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రాకేష్, నాయకులు పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4:

### ఇందిరమ్మ ఇండ్లకు తొలిరోజు 300 దరఖాస్తులు


యూసుఫ్‌గూడ వార్డు కార్యాల యంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దర ఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4 : ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు వెల్లువెత్తుతు న్నాయి. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో మంగళవారం నుంచి ఆయా వార్డు కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తు న్నారు. జీహెచ్ఎంసీ –19 వ సర్కిల్ పరిధిలోని యూసుఫ్‌గూడ, రహ్మత్‌న గర్, వెంగళరావునగర్, ఎర్రగడ్డ, బోర బండ డివిజన్‌లలోని వార్డు కార్యాల యాలలో ఇందిరమ్మ ఇండ్లకు కొత్త దర ఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని 5 వార్డులలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో తొలిరోజు సుమారు 300 దరఖాస్తులు వచ్చాయని యూసీడీ డీపీఓ వెంకట కిష న్‌రావు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో సర్వే పూర్తైన వారు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవద్దని తెలి పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత కార్యాలయాలలోని వార్డు అధికారులను సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు.

### గురుకులాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 4: తెలంగాణ సాంఘిక గురుకులాల్లో బీసీ, ట్రైబల్ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని మహీంద్రహిల్స్ సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాల ప్రిన్సిపాల్ శీలం సునీత మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడిం చారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశా లలో 6వ తరగతి నుంచి 9 వరకు ఖాళీగా ఉన్నాయని విద్యార్థులు దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీజీ టీడబ్ల్యూఆర్ ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈ 8వ తరగతి, మల్కాజ్‌గిరిలో 6వ తతరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లై న్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలి పారు. దరఖాస్తు చేయు చివరి తేదీ ఈ నెల 6వ తేదీ వరకు ఉందని, పరీక్షలు ఈ నెల 23వ తేదీన నిర్వహించను న్నట్లు తెలిపారు.
ఇందుకు కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు నంబర్, బర్త్ సర్టిఫికెట్, ఒక ఫొటో అవసరమని పాఠశాల ప్రిన్సి పాల్ చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యా ర్థులందరూ సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.

## దోమలు వృద్ధి చెందకుండా చర్యలు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4: అత్తాపూర్ మూసీ పరీవాహక ప్రాంతాల్లో రోజు రోజుకు తీవ్రమవుతున్న దోమల సమస్యను నివా రించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. మంగళవారం మూసీ పరిసర ప్రాంతంలో డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. చార్మినార్, ఖైర తాబాద్ జోన్ ఎంటమాలజీ అధికారులు అత్తాపూర్–లంగర్‌హౌస్ మధ్య ఉన్న మూసీ నదిలో గుర్రపు డెక్కను తొలగించి డ్రోన్ల ద్వారా దోమల లార్వాను నివారించడానికి పిచికారీ చేయడంతో పాటు ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు ఎంటమాలజీ అధికారి నామాల శ్రీనివాస్ తెలిపారు. ఆయిల్ బాల్స్ నదిలో వేసి లార్వా వృద్ధి చెందకుండా ఆది లోనే నిర్మూలించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరిం చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోంద్ర కొమురయ్య, సి.నవీన్, శ్రీపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్, శీలం సాయిరెడ్డి, మ్యాడం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ మూసీలో డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా మందును పిచికారీ చేస్తున్న పనులను పరిశీలిస్తున్న ఎంటమాలజీ అధికారి నామాల శ్రీనివాస్ తదితరులు

### కనుల పండువగా జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి రథోత్సవం

జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లిఆలయంలో వార్షిక రథోత్సవం మంగళవారం సాయంత్రం కనుల పండువగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా నిర్వహించిన రథోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ పెద్దమ్మతల్లి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథంపై చేర్చారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులతో పాటు నగరంలోని పలు ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విశేష బాణసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
– బంజారాహిల్స్,ఫిబ్రవరి 4:

### టీటీడీలో వైభవంగా రథసప్తమి వేడుకలు

హిమాయత్‌నగర్,లిబర్టీలోని టీటీడీ ఆల యంలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ వేడుకల సందర్భంగా ఆలయంను రంగురంగుల విద్యుత్ దీపాలు,పలు రకాల పూలతో అందంగా అలక రించారు.తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారిని పురవీధుల్లో రథాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో టీటీడీ ప్రత్యేక అధికారి రమేష్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.
– హిమాయత్‌నగర్,ఫిబ్రవరి4:

## క్యాన్సర్‌పై అవగాహన అవసరం

నారాయణగూడలోని బీజేఆర్ కాలేజీలో డాక్టర్ రాధికను సత్కరిస్తున్న అధ్యాపకులు

హిమాయత్‌నగర్,ఫిబ్రవరి4: ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే నివారించే అవకాశం ఉందని ఉస్మానియా మెడికల్ కాలేజీ వైద్యులు డాక్టర్ ఆర్.రాధిక,డాక్టర్ శ్రీనాథ్ ,బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నా రు.మంగళవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే క్యాన్సర్ ధరిచేరద న్నారు.ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు,అధిక ఒత్తి డి వంటి కారణా లతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఈ వ్యాధి బారినపడిన వారు ఆందోళన చెందకుండా ధైర్యంతో వైద్యం చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు శ్రీనాథ్‌పటేల్, గంగాధర్, వై.ఉమ,డాక్టర్ సునిక, అర్చన, రేష్మా బేగం,ఆర్.పూజిత,సమిన్ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్.. వ్యక్తి అరెస్ట్

వెంగల్‌రావునగర్ : ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న యువకుడిని మంగళవారం ఎస్ఆ ర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్, భీమవరానికి చెందిన నీలేశ్ చోప్రా (28) వైజ యంతి మూవీస్ ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసి మూడేండ్ల కిందట మానేశాడు. ఎస్సార్ నగర్ సమీపంలోని బీకేగూడలో నివాసం ఉంటూ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు విశ్వసనీయ సమా చారం అందుకున్న పోలీసులు దాడిచేసి నిందితు డిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సెల్‌ఫో న్‌ను స్వాధీనం చేసుకున్నామని, అతని బ్యాంకు ఖాతాలో రూ.1.40లక్షలు ఉన్నట్టు గుర్తించా మని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

## బైక్ మీద వెళ్తున్న వ్యక్తిపై దాడి

### –సెల్‌ఫోన్ లాక్కుని డబ్బులు కాజేసిన దుండగులు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 4: బైక్ మీద వెళ్తున్న ఓ వ్యక్తిని అటకాయించి దాడి చేయడంతో పాటు సెల్‌ఫోన్ లాక్కుని వెళ్లిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్న బి.రాహుల్‌రెడ్డి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని దుర్గాభవానీనగర్‌లో హోటల్ వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 25న తెల్లవారుజామున రోడ్డు నంబర్ 5నుంచి వెంకటగిరి వైపు బైక్ మీద వెళ్తున్న రాహుల్‌రెడ్డిని ముగ్గురు వ్యక్తులు అటకాయించారు. కాల్ చేసు కునేందుకు ఫోన్ ఇవ్వాలంటూ లాక్కు న్నారు. తమకు డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. తనవద్ద డబ్బులు లేవని చెప్పగా మరోసారి దాడి చేసి ఫోన్ పే పాస్‌వర్డ్ తీసుకుని పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన రాహు ల్‌రెడ్డి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన అతడు మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 'విదేశీ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం'

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4: ఓయూలో చదువుతున్న విదేశీ విద్యా ర్థుల సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఓయూ అధికా రులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కా రానికి ఓయూ ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేష నల్ ఎఫైర్స్ (ఓఐఏ)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో అధికా రులు సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని త్వరి తగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటి నుంచి ప్రతీ నెలా నాలుగో శనివారం విద్యార్థులతో సమా వేశం నిర్వహించి, సమస్యలను తెలుసు కుంటామని అధికారులు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం అధి కారులే సమావేశం ఏర్పాటు చేయడం పట్ల విదేశీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఐఏ డైరె క్టర్ ప్రొఫెసర్ విజయ, జాయింట్ డైరె క్టర్లు ప్రొఫెసర్ శ్రీలత, డాక్టర్ ఎంఏ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఓఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ